RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -331 పేజీలు - 08 వెల - 04/- శనివారం 25 అక్టోబర్ 2025





# అగ్నికీలలల్లో డెత్ జర్నీ

## 19 నిండు ప్రాణాలు బుగ్గి

### కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం

## రాష్ట్రపతి, ప్రధాని.. తీవ్ర దిగ్భ్రాంతి

కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం తనను తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్రపతి అన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు న్నాను.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ఆకాంక్షించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటిం చారు. క్షతగాత్రులకు ?50 వేల తక్షణ సాయం అందజేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

- మంటల్లో కాలి బూడిదయిన బస్సు
- బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
- ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
- బతికిబయటపడ్డ 22మంది
- పలువురికి గాయాలు..ఆస్పత్రిలో చికిత్స
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు
- క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ
- మృతుల కుటుంబాలకు 5లక్షలు..
- క్షతగాత్రులు 2లక్షల పరిహారం
- డిఎన్ఏ పరీక్షల ఆధారంగా ఆనవాళ్లు అప్పగింత
- డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత




**కర్నూలు,అక్టోబర్ 24,ఆంధ్ర ప్రగతి**

మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది.

2లో.

# భూ కేటాయింపులలో కొత్త పాలసీ

- రెవెన్యూశాఖలో భూ సంస్కరణలపై మంత్రుల కమిటీ చర్చ
- సర్వీస్ ఇనామ్ భూములపై విధానాల రూపకల్పన
- అందరికీ ఇళ్లు నిర్మించే అంశపై చర్చలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, పార్థసారథి

**అమరావతి,అక్టోబర్ 24, ఆంధ్ర ప్రగతి**

అందరికీ ఇళ్లు, రెవెన్యూశాఖలో భూ సంస్కరణలపై మంత్రుల కమిటీ చర్చించింది. సర్వీస్ ఇనాం పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన దృష్ట్యా.. భూ కేటాయింపుల విషయంలో కొత్త పాలసీపై చర్చించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు, హౌసింగ్‌పై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం సమావేశమైంది. మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, పార్థసారథి, ఫరూక్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం వర్చువల్‌గా హాజరయ్యారు. సమావేశం



అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. టిడ్కో ఇళ్ల కేటాయింపులపై జీవోఎంలో చర్చించినట్లు చెప్పారు. సర్వీస్ ఇనామ్ భూములపై విధానం రూపొందించాలని నిర్ణయించినట్లు మంత్రి అనగాని తెలిపారు. దీనిపై అధ్యయనం చేసేందుకు దేవాదాయశాఖ అధికారులు, తహసీల్దార్లతో కమిటీ వేశామని, 45 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు.

మిగతా 2లో...

# నెంబర్ వన్‌గా తెలుగుజాతి

### తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి,అక్టోబర్ 24,ఆంధ్ర ప్రగతి**

తెలుగుజాతికి తిరుగులేదని.. ప్రపంచంలో నెంబర్ వన్‌గా తయారవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దుబాయ్ లీమెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచమంతా రాణిస్తున్నారని గుర్తు చేశారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారని వ్యాఖ్యానిం చారు. గల్ఫ్ దేశాల నుంచి తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంమిగతా 2లో...



# గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఎపి

### సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు

### బిజినెస్ కౌన్సిల్ భేటీలో మంత్రి లోకేశ్ వివరణ



2లో.

# అడవులు జాతి సంపద... ప్రతి అంగుళం అమూల్యం

### అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారిని ఉపేక్షించం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టీకరణ

**అమరావతి,అక్టోబర్ 24, ఆంధ్ర ప్రగతి**

అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అలాగే అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.మిగతా 2లో...



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అగ్నికీలల్లో డెత్ జర్నీ



**కర్నూలు,అక్టోబర్ 24, ఆంధ్ర ప్రగతి**

మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు

బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## మొత్తం కుటుంబం సజీవదహనం



నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గోళ్లవారిపాలెంకు చెందిన గోళ్ల రమేష్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు సహా సజీవ దహనమయ్యారు. ఉపాధి నిమిత్తం బెంగళూరులో స్థిరపడిన రమేష్ కుటుంబం, హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం బలి తీసుకుంది. కుటుంబం మొత్తం మృత్యువాత పడటంతో వారి స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## స్థానికులు మానవత్వం

ఈ ప్రమాదంలో కొందరు స్థానికులు మానవత్వం చాటుకున్నారు. హిందూపుర్‌కు చెందిన నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆరుగురు క్షతగాత్రులను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా, పుట్టపర్తి నుంచి వస్తున్న హైమరెడ్డి అనే మహిళ బస్సులో మంటలు రావడాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.



## క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ

బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు,



తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్

ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు



చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హారీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.




## బాధితులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం

**ఏపీ, కర్ణాటక మంత్రులతో త్వరలో సమావేశం**

**బస్సుల ఓవర్ స్పీడ్ నియంత్రణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

కర్నూలు వద్ద జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ దుర్ఘటనలో మరణించిన తెలంగాణ వాసుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలూ తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో త్వరలోనే ఒక సమావేశం నిర్వహించనున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలు, వేగ నియంత్రణపై కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. బస్సుల ఓవర్ స్పీడ్‌ను అరికట్టేందుకు ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య నెలకొన్న అనారోగ్యకరమైన పోటీ కూడా ప్రమాదాలకు ఒక కారణంగా నిలుస్తోందని, దానిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

# భూ కేటాయింపులలో కొత్త పాలసీ

**(మొదటి పేజి తరువాయి)**

ఫ్రీహోల్డ్ భూముల విధానాలు సరళీకరించాలని నిర్ణయించాం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితో పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. వివిధ కంపెనీలకు భూముల కేటాయింపు విధానంపై చర్చించాం. వక్ఫ్ భూముల సంబంధిత సమస్యల పరిష్కారంపై చర్చించామని అన్నారు. 2014లో కేంద్రం 7 లక్షల టిడ్కో ఇళ్లు ఇచ్చిందని మంత్రి నారాయణ తెలిపారు. కేంద్రం ఇచ్చిన వాటిలో 5 లక్షల ఇళ్లు గ్రౌండ్ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం 2.61 లక్షల టిడ్కో ఇళ్లు ప్రకటించినా పూర్తి చేయలేదని, వచ్చే జూన్ నాటికి అన్ని టిడ్కో ఇళ్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పార్థసారథి తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన వాటిలో వినియోగంలో లేని లేఅవుట్లు రద్దు చేస్తామన్నారు. 'గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు, సెంటున్నర స్థలాలు రద్దు చేస్తున్నాం. వాటికి బదులుగా 2, 3 సెంట్లు ఇవ్వాలని నిర్ణయించాం. ఇళ్లు కట్టుకోనివారు కోరితే.. స్థలం పెంచి ఇచ్చేందుకు యోచిస్తున్నాం అని పార్థసారథి తెలిపారు.గత జగన్ ప్రభుత్వం పేదలకి సెంటు భూమి ఇచ్చిందని.. కానీ అవి నివాస యోగ్యానికి పనికి రానివని మంత్రి పార్థ సారథ్గ ÷ర్ అయ్యారు. లే అవుట్లు ప్రారంభం కాని చోట వాటిని రద్దు చేసి 2, 3 సెంట్లని తమ ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. ఇంకా నిర్మాణం పూర్తి చేసుకోని చోట ఉన్నవారికి 2,3 సెంట్లు కేటాయించాలని నిర్ణయించామని వివరించారు. ఈ ప్రక్రియని మరోసారి ముందుకు తీసుకెళ్తామని చెప్పుకొచ్చారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే విషయంపై కూడా చర్చించామని అన్నారు. ఈ విషయంలో నెలకొన్న సమస్యలని అధిగమించి ముందుకెళ్తామని మంత్రి పార్థ సారథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. జగన్ మోహన్ రెడ్డి ఏపీ అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని సూచించారు. బాలకృష్ణ గురించి అభ్యతరకరంగా జగన్ ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు మంత్రి కొలుసు పార్థసారథి.

విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ..డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు. జగన్ హయాంలో ఎందుకు డేటా సెంటర్ పెట్టలేదని నిలదీశారు.

# అడవులు జాతి సంపద... ప్రతి అంగుళం అమూల్యం

**(మొదటి పేజి తరువాయి)**

శుక్రవారం కృష్ణా జిల్లాలోని కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో అటవీ శాఖ అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దామని సూచించారు. ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి లభిస్తోందని చెప్పుకొచ్చారు. అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలని అధికారులకి దిశానిర్దేశర చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఏపీకి వరం కావాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# నెంబర్ వన్‌గా తెలుగుజాతి

**(మొదటి పేజి తరువాయి)**

ద్రబాబు మాట్లాడారు. 30 ఏళ్ల ముందు ఐటీని ప్రోత్సహించానని.. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయని తెలిపారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే.. ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్ తీసుకువస్తున్నామని వెల్లడించారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామని సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న సీఎం ..15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఏపి

**సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు**

**బిజినెస్ కౌన్సిల్ భేటీలో మంత్రి లోకేశ్ వివరణ**

అమరావతి,,**ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా మార్చి, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి రోజు మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడిపారు. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని తెలిపారు. భారతదేశంలో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధప్రదేశ్‌ను పరిగణించాలని కోరారు. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తామని వెల్లడించారు. తమది జాతీయ దృక్పథం కలిగి ఉన్న పార్టీ అని, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా తాము ఎప్పుడూ జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపామని వివరించారు. ఆంధప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 25 అక్టోబర్ 2025

# రైతు మాస్టర్స్ ట్రైనర్స్ గుర్తింపు శిక్షణా కార్యక్రమం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 24:** నంద్యాల జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు నిర్వాహణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ప్రాకృతి వ్యవసాయ విధానం నేపథ్యంలో "రైతు మాస్టర్ ట్రైనర్స్ గుర్తింపు శిక్షణ" కార్యక్రమం అక్టోబర్ 23 మరియు 24 తేదీలలో విజయవంతంగా నిర్వహించబడింది. రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో, ఎంపిక చేసిన రైతు మాస్టర్ ట్రైనర్స్‌కు 6 నుండి 10 మంది ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ను మ్యాప్ చేయడం జరిగింది. వీరు తమ స్వంత పొలాల్లో ప్రకృతి వ్యవసాయ మోడల్స్ ఏర్పాటు చేసి, నేర్చుకున్న పద్ధతులను ఇతర రైతులకు శిక్షణ రూపంలో అందించనున్నారు. అదనంగా, లీడ్ ఫార్మర్స్‌ను ఎంపిక చేసి, వారి పొలాల్లో కూడా మోడల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రకృతి వ్యవసాయ మోడల్స్ సంఖ్యను పెంచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా డిపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయ విధానం రైతులకు తక్కువ పెట్టుబడితో స్థిరమైన మరియు నిరంతర ఆదాయం కల్పించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. అడిషనల్ డిపిఎం అబ్దుల్ సలాం మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మండల, గ్రామ సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలనే దృష్టితో సప్తసూత్రాలను పాటించేలా చర్యలు తీసుకోవాలి. అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఎస్ ఈ ఆర్ పి ద్వారా లోన్ రూపంలో పొందవచ్చని" తెలిపారు. అలాగే ప్రకృతి పద్ధతిలో సాగు చేసిన ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతులు అధిక ఆదాయం పొందగలరని, ప్రతి మహిళ తమ ఇంటి పరిసరాల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా రసాయన రహిత ఆహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. జిల్లా స్థాయి ఎన్ ఎఫ్ ఎస్, మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎం గ్రీన్ ఎనర్జీ సోలార్ ప్రాజెక్టుకు కేటాయించిన భూమిని పరిశీలించిన జెసి.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం, అక్టోబర్ 24:** పాణ్యం మండలం, కందికాయలపల్లె గ్రామంలో నిర్మించే ఏఎం గ్రీన్ ఎనర్జీ సోలార్ ప్రాజెక్టుకు కేటాయించిన భూమిని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ... ఏఎం గ్రీన్ ఎనర్జీ సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి దాదాపు 68 ఎకరాల భూమి కేటాయించడం జరిగిందన్నారు. ఈ భూమికి సంబంధించి హద్దులు మ్యాపులను జెసి పరిశీలించి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు సలహాలను రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, సోలార్ ప్రాజెక్టు ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి.

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 24:** స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ...జిల్లాలో స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒక పోలింగ్ స్టేషన్లో 12 వందల ఓటర్లు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ బూతు నందు మరొక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అందిన 6, 7, 8 ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని ఎన్నికల విభాగం అధికారులకు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం..!

### మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు డ్రైవర్ లకు జైలు శిక్ష.

### రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించండి... సురక్షితంగా గమ్యం చేరండి.

### ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ క్రైమ్ అక్టోబర్ 24:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మరియు ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నంద్యాల జిల్లా యస్పీ సునీల్ షెరాన్, ఆదేశాలమేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీ ప్రమోద్ సూచనలతో, ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై లు మరియు సిబ్బంది గత కొద్ది రోజులుగా ఆళ్లగడ్డ పట్టణం లో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ రామిశెట్టి.వీరభద్రుడు మరియు ఆటో డ్రైవర్ గాలిపోతుల.సుధాకర్ లను శుక్రవారం ఆళ్లగడ్డ, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు హాజరు పరచగా గౌరవ మెజిస్ట్రేట్ టి.భాస్కర్ స్కూల్ బస్సు డ్రైవర్ అయిన రామిశెట్టి వీరభద్రుడు కు 14 రోజులు మరియు ఆటో డ్రైవర్ గాలిపోతుల సుధాకర్ కు 10 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టాలు ప్రస్తుతం చాలా కఠినంగా ఉన్నాయని, నిభందనలు అతిక్రమించి వాహనం నడిపి పట్టుబడిన వారిపై వారి నేరానికి తగినట్లు జైలు శిక్ష, భారీ జరిమానాలు, వాహనం సీజ్, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు మొదలైన కఠిన చర్యలు తీసుకోబడతాయని, తల్లితండ్రులు కూడా మైనర్ డ్రైవింగ్ వంటివి ప్రోత్సహించవద్దని, మైనర్ డ్రైవింగ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమాని మరియు తల్లితండ్రులు కూడా భాద్యులు అవుతారని హెచ్చరించారు.

# పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టిన జిల్లా పోలీసులు

### నంద్యాల జిల్లా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో పాఠశాలలు, విద్యా సంస్థలలో వ్యాసరచన పోటీలు. అవగాహన సదస్సులు నిర్వహించిన పోలీసు అదికారులు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ అక్టోబర్ 24:** అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధులలోని పలు విద్యా సంస్థలలో, పాఠశాలలలో "లైంగిక నేరాల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర" "అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు ఈరోజు వివిధ పాఠశాలలలో వ్యాసరచన పోటీలు, అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. పోలీసులు అహర్నిశలు శ్రమిస్తూ సంఘ విద్రోహ శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణాలు త్యాగం చేస్తుండటం జరుగుతోందన్నారు. అంతేకాకుండా సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. పోలీసుల సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన చేసుకోవడం, గుర్తించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయటం, పోలీసు శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం మరియు పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు.
అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలని త్యాగం చేసి అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు.

# ఈనెల 28వ తేది ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయాలి.

### పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచిన పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీ నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు నేడు స్థానిక కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నేడు ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి మరియు వైసీపీ నేతలు మాట్లాడుతూ... ప్రధానంగా విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడిచారని , మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం కేవలం దాచుకో.. దోచుకో అనే ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం కొంతైనా లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య విద్యను పేద, మధ్య తరగతి విద్యార్థులకు చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తే వాటిని అమలు కాకుండా అడ్డుకుంటూ పిపిపి విధానానికి తెరలేపడం దుర్మార్గమైన చర్యలని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేసేందుకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. కోటి సంతకాల సేకరణ లేఖలను రాష్ట్ర గవర్నర్ కు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందజేసి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన వెనక్కి తీసుకోవాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయినాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ శశికళ రెడ్డి, అంటే మేధావులు సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, అధికార ప్రతినిధిఅనిల్ అమృత రాజ్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు కారు రవి కుమార్, నంద్యాల జిల్లా వైసీపీ సెక్రెటరీ దేవనగర్ భాష, నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ నంద్యాల జిల్లా లీగల్ సెల్లుఅధ్యక్షుడు రామసుబ్బయ్య , జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, జిల్లా వైసీపీ సెక్రెటరీ హరి, కౌన్సిలర్స్ కృష్ణమోహన్ మేస చంద్రశేఖర్ చంద్రశేఖర్ రెడ్డి కలాం భాష, చింపింగ్ బషీద్ కో ఆప్షన్ సభ్యులు సలముల్లా, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్, మునయ్య, సాయిరాం రెడ్డి జాకీర్ హుస్సేన్,తదితరులు రహమతుల్లా, ఎద్దు రవి, జిల్లా సెక్రెటరీ అశోక్ రెడ్డి,పార్థుడు, పైలట్, కుమ్మరి రాముడు, శంకర్ నాయక్,సితార శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన మొక్కజొన్నను పరిశీలించిన స్టేట్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 24:** మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా పంటలు సాగు చేసి నష్టాలను చవిచూసిన అన్నదాతల కష్టాలను రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మహాదేవపురం గ్రామంలో గాలి వాన బిబస్తానికి నేలకు ఒరిగి నీట మునిగి తడిసిన మొక్కజొన్న పంట పొలాలను ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 5వేల ఎకరాలలో పంట నష్టం జరిగి ఉంటుందని రైతులు సూచనప్రాయంగా తెలియజేసినట్లు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జరిగిన నష్టాన్ని స్థానిక శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళతనని హామీ ఇచ్చారు. ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి చేతికి అందే దశలో ఎడతెరిపిలేని వర్షాలకు నీటిపాలు కావడం పట్ల శ్రీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకొని ధాన్యం వర్షానికి తడవకుండా అప్రమత్తంగా ఉండాలని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట మహాదేవపురం టిడిపి నేత వెలుగోడు మహేష్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రాయలసీమ ఆయకట్టుకు నీరు అందించండి.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:**
భూసేకరణకు సార్థకత కలిగించండి..రాయలసీమ ప్రాజెక్టుల ఆయకట్టుకు నీరు అందించండి అన్న నినాదంతో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక భాగస్వామ్యంతో శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నందు బహిరంగసభ జరిగింది. ఈ బహిరంగసభకు ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక నాయకులు, ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుంచి ప్రజా, రైతుసంఘాలు, రైతు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఒకవైపు భారీ వర్షాలు కురుస్తున్నా రైతులు, ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయడం విశేషం. ఈ సందర్భంగా బహిరంగసభకు అధ్యక్షత వహించిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. శ్రీశైలం నిర్మాణానికి 60 వేల ఎకరాలు త్యాగం చేశాం. మా ఊళ్లు, మా భూములు, మా జీవితాలు నీట మునిగాయి. గుండెల నిండా బాధను దిగమింగుకుని, 'మా బిడ్డలకైనా నీరు దక్కుతుంది' అని ఆశపడ్డాం.కానీ... ఏం జరిగింది..

శ్రీశైలం గేట్లు ఎత్తితే ఒక్క చుక్క నీరు కూడా మా రాయలసీమకు రాదు. చరిత్రలోనే ఇంతకంటే పెద్ద అన్యాయం ఉంటుందా అని దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

శ్రీశైలం ప్రాజెక్టు వలన రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతాం అని నాలుగు దశాబ్దాల కిందట పాలకులు హామీ ఇచ్చినా నేటికీ ఏ ప్రభుత్వం కూడా ఆ దిశగా కార్యాచరణ చేపట్టలేదని విమర్శించారు. ఇది రాయలసీమ ప్రజలకు దశాబ్దాల నిరీక్షణ... తీరని ఆశగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సార్ బీసీ, హెచ్ ఎన్ ఎస్ ఎస్, జి ఎన్ ఎస్ ఎస్, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు మొదలుపెట్టారు.

మా ప్రాణంగా చూసుకున్న 3 లక్షల ఎకరాల భూమిని మళ్ళీ ప్రాజెక్టుల కోసం మళ్లీ ఇచ్చాం. 80-90% పనులు పూర్తయ్యాయి. కానీ ఆగిపోయాయి!

14 లక్షల ఎకరాలకు నీరు దక్కాల్సిన చోట కాలువల ద్వారా నేరుగా నీరు అందుతున్నది కేవలం 2 లక్షల ఎకరాలకే.

మరో రెండు లక్షల ఎకరాలకు మోటార్లు పెట్టి, అప్పులు చేసి, ఎకరాకు రూ. 20-40 వేలు ఖర్చు చేసి గుండె ఆగినంత పనిగా నీళ్లు ఎత్తిపోసుకుంటున్నాం.

మిగిలిన రైతులేమో ఆకాశం వైపు చూస్తూ కన్నీరు కారుస్తూ మానసిక వేదనతో కుమిలిపోతున్నాం. రైతుల కష్టం పాలకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

రాయలసీమలో పూర్తవ్వాల్సిన 10-20% పనులను పూర్తి చేయని ప్రభుత్వం మళ్లీ కొత్తగా భూసేకరణలకు ప్రణాళికలు రచిస్తోందనీ, పోతిరెడ్డిపాడు నుంచి మాకు రావాల్సిన నీటిని... నిప్పుల వాగు, గాలేరు, కుందూ నదుల మార్గంగా సముద్రంలోకి తరలించే కుట్ర జరుగుతోంది. ఇది మా నీటిపై ద్రోహం తలపెట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాకు కావాల్సింది బిచ్చం కాదు..మాకు చట్టబద్ధంగా సంక్రమించిన హక్కులను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టు పనులను, పంట కాలువల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలి. శ్రీశైలం ప్రాజెక్టులో రాయలసీమకు బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన హక్కులను అమలుపరచాలనీ, నిప్పుల వాగు, గాలేరు, కుందూ నది విస్తరణ పనులను వెంటనే ఆపాలి, రాజోలి, జోలదోరాశి రిజర్వాయర్ల కోసం భూములు ఇచ్చిన రైతులకు తక్షణమే పరిహారం విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక కన్వీనర్ మహాదేవ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ని అమ్మకాలప్రదేశ్ గా పాలకులు మార్చారని ఇది భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ అంధకార దిశగా మారే ప్రమాదం పొంచివుందని ఆందోళన వ్యక్తం చేశారు.

పోలవరం నుంచి లాగేశారు. ఇప్పుడు సొమ్ములు సంపాదించడానికి బనకచర్లను తెరపైకి తీసుకొచ్చారు. ఇది ప్రజల కోసం కాదు...నాయకుల జోబులు నింపడానికే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హంద్రీనీవాలో భాగమైన పందికోన రిజర్వాయర్ కింద ఆయకట్టు కాలువలకు రెండు వందల కోట్లను విడుదల చేయడానికి మనసొప్పని ప్రభుత్వం ఎనభైవేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల ను చేపట్టడం ఇది ప్రజల కోసం కాదనీ కేవలం ప్రభుత్వ పెద్దల కోసమేనని దుయ్యబట్టారు. రాయలసీమ సమాజానికి ఆంధ్ర ఉద్యమాల వేదిక సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తోందని అన్నారు.

ఈ బహిరంగసభలో గన్నవరం విమానాశ్రయ బాధిత సంఘం నాయకురాలు వేదవతి, రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.రమణయ్య, ప్రజా పరిరక్షణ సమితి నాయకులు హరిక్రిష్ణ, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, జలసాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి, అనంతపురం జలసాధన సమితి నాయకులు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

### వర్షపు నీటి నిలువలు డ్రైనేజీ అడ్డంకులు తొలగిస్తూ.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 24:**సిరివెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీలలో శుక్రవారం :వర్షపు నీటి నిలువలను డ్రైనేజీ సరఫరాకు అడ్డంకిగా మారిన వ్యర్థాలను తొలగించినట్లు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ తెలిపారు. అధిక వర్షాల కారణంగా డ్రైనేజీ నీరు వర్షపు నీరు కలిసి ఏకమై కాలువలు పొంగిపొర్లుతుండగా సర్పంచ్ లక్కాకుల చంద్ర, మరియు టిడిపి నేత బిసి ఫీదా హుస్సేన్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో మురికి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చేసినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన కాలుష్యాన్ని తొలగిస్తూ పలు వార్డులలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, జెసిబి యంత్రం వెళ్లలేని చోట పదిమంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ దోమతెరలు వాడుతూ ఆరోగ్య మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:**



నంద్యాల పట్నానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ గురువారం రాత్రి నంద్యాల రైల్వే స్టేషన్ రోడ్డు ఎస్ పి జి హై స్కూల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. బైక్ పై వస్తున్న ఉపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు బాగా ఉంటా జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు అయితే మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కి తరలించగా ఎక్కడ ఆయన కోలుకోలేక శుక్రవారం ఉదయం 10 గంటలకు మృతి చెందాడు. యుటిఎఫ్ నంద్యాల జిల్లా సీనియర్ నాయకుడిగా బాధ్యతలను నిర్వహించారు బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట ఉన్నత పాఠశాలలో బయాలజీ అసిస్టెంట్గా పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందారు గతంలో నంద్యాల జిల్లా లోని దొర్నిపాడు మండలం రుద్రవరం గోస్పాడు మహానంది మండలాల్లో పనిచేస్తూ పదోన్నతి పై తుగ్గలి మండలం నుండి ఇటీవలే బదిలీపై బనగాలపల్లె మండలం జడ్పిహెచ్ఎస్ ఇల్లూరి కొత్తపేటలో పనిచేస్తున్నాడు. ఈయన మొదటి నుండి యుటిఎఫ్ కార్యకర్తగా మండల బాధ్యునిగా అలాగే జిల్లా కార్యదర్శిగా పనిచేశాడు ఉపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ మృతి పట్ల యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతాపం వ్యక్తం చేశారు ఉపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

---

### నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## ఐక్యరాజ్యసమితి దినోత్సవం.

**శారద విద్యాపీఠంలో నిర్వహణ.**

**"ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి కృషి" అంశంపై వ్యాసరచన,వక్తృత్వపు పోటీలు.**

**కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో బహుమతి ప్రదానం.**

**ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్యరాజ్యసమితి కృషి విశిష్టమైనది: డాక్టర్ రవి కృష్ణ.**



ఐక్యరాజ్యసమితి దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డాక్టర్ రవికృష్ణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:**
శుక్రవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శారదా విద్యాపీఠం పాఠశాలలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, పాఠశాల కమిటీ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచాన్ని యుద్ధాల బారి నుండి తప్పించి, శాంతి స్థాపన కోసం ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిందని, వివిధ విభాగాల ద్వారా ప్రపంచ ప్రజల సమగ్ర అభివృద్ధికి,ఆరోగ్య రక్షణకు,బాలల సంరక్షణకు,మానవ హక్కుల పరిరక్షణకు,దేశాల మధ్య సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి చేసిన కృషి విశిష్టమైనదన్నారు.

ఈ సందర్భంగా "ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి కృషి" అన్న అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీల విజేతలకు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో బహుమతి ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణయ్య, పాఠశాల కమిటీ ప్రతినిధులు చెన్నకేశవులు, వసుంధర, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు:**
వ్యాసరచన పోటీలో మీనాక్షి,చందు,జగదీష్ వరసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించగా,గౌరీ, మహమ్మద్ స్పెషల్ జ్యూరీ బహుమతులు అందుకున్నారు. వక్తృత్వపు పోటీలో తరుణ్,శశాంక్,అష్రఫ్ వరుసగా





ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా, స్పెషల్ జూరి బహుమతులు అఫాన్, మానస అందుకున్నారు.

## మోక్ష ప్రాప్తికై బోధించబడిన గ్రంథం భాగవతం.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే. -గోపూజతో ఘనంగా ముగిసిన ధార్మిక కార్యక్రమాలు.

**ఆంధ్ర ప్రగతి జూపాడు బంగ్లా అక్టోబర్ 24:**
మోక్షప్రాప్తికై అవతరించిన గ్రంథమే భాగవతం అని, భాగవతాన్ని స్మరించడం, పఠించడం, శ్రవణం చేయడం మోక్ష ప్రాప్తికి హేతువులని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తూడిచెర్ల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు శ్రీమద్రామాయణం మహాభారతం, భగవద్గీతలపై జయదేవానంద స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో



అలరించాయి. వేదపండితులు వడ్డమాని వేంకట నాగశర్మ, వేంకట శ్రీనివాస కుమార శర్మ ఆధ్వర్యంలో భక్తులందరితో సామూహిక కుంకుమార్చన మరియు గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండు బాల మద్దిలేటి, ఎంపిటిసి సభ్యులు దొడ్డా నాగమణి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు బి. పద్మనాభయ్య, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త ఎ. రమణయ్య శెట్టి, ఎన్ రాముడు, ఎ.సత్యనారాయణ శ్రేష్టి,తి.తి.దే. ధర్మ ప్రచారం మండలి సభ్యులు పి. రామచంద్రుడు, ఎ. శివశంకర రెడ్డి, కుమ్మరి మధు, గండు బాలకృష్ణ, ఎ.నాగేంద్ర గౌడ్, డి.చిన్న నరసింహులు, శ్రీ సీతారామాంజనేయ స్వామి భజన బృందం, శ్రీ వేణుగోపాల స్వామి భజన బృందం, శ్రీ వేణుగోపాల స్వామి సేవా బృందం, శ్రీ రామాలయం కమిటీ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ పారిశ్రామికవేత్త బి. పద్మనాభయ్య ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని అందించారు.

# అభివృద్ధి, సంక్షేమం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యం.

**నంద్యాల జిల్లాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటన. - మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం, భూమి పూజలు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 24:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెలుతుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లాలోనీ నందికొట్కూరు, శ్రీశైలం, నంద్యాల, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటనలతో ఎంపీ నిధులతో చేపట్టిన మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మరికొన్ని పనులకు భూమి పూజలు చేశారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడ్యాల మండలం భాస్కా పురం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, జూపాడుబంగ్లా మండలం రామ సముద్రం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, మండల కేంద్రమైన పాములపాడు ఎస్. సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం శ్రీనగర్ గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, పాణ్యం నియోజకవర్గం కొండజూటూరు గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన ఆర్ ఓ ఫాంట్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అదేవిధంగా నంద్యాల ఎన్ జీ ఓ కాలనీలో ఏరో కిడ్స్ మాడల్ స్కూల్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. అలాగే పాణ్యం మండలం మద్దూరు గ్రామం లో రూ. 5లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు,




మండల కేంద్రం పాణ్యంలోని దొంగు రస్తా రూ. 9 లక్షలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డు ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ తరిగోపుల నాగేశ్వరావు,

బి ఎస్ ఎన్ ఎస్ టెలికామ్ సంస్థ సలహాకమిటీ సభ్యులు కురువ రమేష్. పాణ్యం శ్రీనివాస యాదవ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, పాములపాడు టీడీపీ నాయకులు గాండ్ల రవి. గాండ్ల సురేష్ .కే వెంకటేశ్వర్లు. టేకూరి సాయి. అన్వర్ భాష. పాములపాడు సర్పంచ్ భాగ్యమ్మ. రాజశేఖర్. కురువ ఎల్లయ్య. సాయికుమార్. మిట్టకందాల చింతల కుమార్, పాణ్యం మండలం మద్దూరు గణపం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు.

**-ఎస్సై చిన్న పీరయ్య యాదవ్.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 24:** సోషల్ మీడియాలో వ్యక్తుల యొక్క పరువు ప్రతిష్టలకు మనోభావాలకు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని శిరివెళ్ళ ఎస్ఐ చిన్న పీరయ్య యాదవ్ హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అన్నారు. సోషల్ మీడియాలో కులమత వర్గాల పరంగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అటువంటి పోస్టులు పెట్టిన వారిని గుర్తించి కఠినంగా వ్యవహరిఇస్తామని అన్నారు. తప్పుడు వార్తలు దుష్ప్రచారం చేసినా సోషల్ మీడియా పోస్టుల ద్వారా సమాజంలో ఉద్రిక్తతలు గొడవలు కచ్చులు కార్పన్యాలు చెలరేగే విధంగా ప్రయత్నం చేసే వారిపై పలు సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ హెచ్చరించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ఎవరూ మినహాయింపు కాదని ఆయన స్పష్టం చేశారు. విభేదాలు సృష్టించేలా పోస్టులు పెడితే బిఎన్ఎస్ 353 (2) (3) సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలువివాదాలు, ఘర్షణలకు దారి తీసే సున్నితమైన అంశాలతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో ఫేక్ కంటెంట్ క్రియేట్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సామాజిక మాధ్యమాలు నిర్మాణాత్మకమైన, నిజాయితీతో కూడిన సమాచార మార్పిడికి వేదికగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేసారు.

## పిల్లలు స్మార్ట్ ఫోన్ కు బానిసవ్వకుండా జాగ్రత్తపడాలి.

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



పి.మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త,డోన్.

**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్,24:**

ప్రస్తుతం ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్ వాడుతున్నారు. కొంత మంది తల్లిదండ్రులు వారి పనిలో వారు ఉండడానికి పిల్లలకి స్మార్ట్ ఫోన్ ను అలవాటు చేస్తున్నారు. కొంత మంది రెండు సంవత్సరాలు నిండని పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇచ్చి దానిని ఆటబొమ్మగా అలవాటు చేస్తున్నారు. చిన్న వయసులోనే సెల్ ఫోన్ ఎక్కువగా వాడటం ద్వారా జ్ఞాపకశక్తి తగ్గడం, అసహనం, చిరాకు లాంటి పలు రకాల సమస్యలతో పాటు అది వారి మానసిక, శారీరక ఆరోగ్య పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. పిల్లలు స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే కాకుండ పిల్లలు ఖచ్చితంగా 8 గంటల సమయం నిద్రపోయేలా చూసుకోవాలి. ప్రతి రోజు పిల్లలతో మాట్లాడుతూ వారి ప్రతిస్పందనను తెలుసుకుని పిల్లలు స్మార్ట్ ఫోన్ వ్యసన బారిన పడకుండా చూసుకునే బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. తల్లిదండ్రులు భోజనం చేసేటప్పుడు, మాట్లాడే సమయంలో ఫోన్‌లను దూరంగా ఉంచాలి. ఎందుకంటే పెద్దవాళ్లు ఏం చేస్తారో పిల్లలు కూడా అదే చేస్తారు. కాబట్టి ముందుగా మనలో మార్పు వచ్చాక పిల్లల్లో మార్పు తీసుకురావడానికి ప్రయత్నించాలి. నిద్రపోయే ముందు వారి ఫోన్లను వాడకుండా జాగ్రత్త పడాలి. ఇలాంటి చిన్న చిన్న పనులు చేయడం ద్వారా క్రమంగా స్మార్ట్ ఫోన్ల వ్యసనాన్ని తగ్గించుకోవచ్చుని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

## నంద్యాలలో కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:** వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపడుతున్న కోటి సంతకాల సేకరణకు నంద్యాలలో విశేష స్పందన లభించింది. నేడు వైఎస్సార్సీపీ నాయకులు బొమ్మలసత్రంలో 21,22,28,29,30,31,32,33 వార్డులలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలతో మద్దతు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 28వ తేదీ నంద్యాలలో చేపడుతున్న ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని విజయ వంతం చేయాలని వైసీపీ నేతలు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కోటి సంతకాల సేకరణకు నంద్యాలలో విశేష స్పందన లభించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం లో ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీలు లేవని అసత్య ఆరోపణలు చేయడం ఎంతో హాస్యాస్పదం అన్నారు. ఐతే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ రాష్ట్రంలో 60 పీజీ మెడికల్ సీట్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారని, అందులో 19 పీజీ సీట్లు నంద్యాల మెడికల్ కళాశాలకు కేటాయించారని వెల్లడించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, నంద్యాలజిల్లా వైసిపి సెక్రటరీ దేవ నగర్ బాషా,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నూనెపల్లె ప్రాంతంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నియమించాలని ఎంపీ శబరి కి వినతి పత్రం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:**
యుద్ధ ప్రాతిపదికన నూనెపల్లె ప్రాంతంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నియమించాలని ఈ విషయమై ఈరోజు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ శబరి తో నూనె పల్లె ప్రజలు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే ఆమె కూడా స్పందించి ఈ విషయంలో కచ్చితంగా నేను రైల్వే బోర్డు మీటింగ్లో చర్చిస్తానని ఈ నిర్మాణం ఆలస్యం కాకుండా కృషి చేస్తానని ఆమె హామీ ఇవ్వడం జరిగింది నూనెపల్లె ప్రాంతం పారిశ్రామికంగా బాగా అభివృద్ధి అయినటువంటి ప్రాంతం ఈ ప్రాంతం ప్రజలతో కళకళ ఆడుతూ ఉండేది 20 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల మరి రైల్వే ట్రాక్ అడ్డం రావడం అనేది జరిగింది దానివల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుంది మరి ముఖ్యంగా నూనెపల్లి రైల్వే ట్రాక్ వ్యవసాయదారులు వ్యాపారస్తులు మరియు ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు మరియు పశుపోషకు లు జీవించేటువంటి వారు ఎక్కువగా ఉన్నారు. మరి మరియు నూనె పల్లె ప్రాంతానికి 30 గ్రామాల నుంచి జనాలు రాకపోకలు జరుగుతూ ఉంటాయి ఈ గ్రామానికి తొమ్మిది కౌన్సిల్ వార్డ్ లతో 50 వేల జనాభా ఉన్నటువంటి ప్రాంతం ఇది. ఓవర్ బ్రిడ్జి పైన ప్రయాణం చేయాలంటే నూనెపల్లి ప్రజలకు నాలుగు కిలోమీటర్ల అదనంగా ప్రయాణం చేయవలసి వస్తున్నది అంతేకాకుండా ఓవర్ బ్రిడ్జి పైన ఈ ట్రాఫిక్ సమస్య వల్ల ప్రమాదాలు జరుగుతున్నది ఈరోజు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినితి పత్రము ఇవ్వడం జరిగినది అంతేకాకుండా ఎంపీ స్పందించి స్వయాన ఆమె పరిశీలించి అండర్ ప్రాసెస్ బ్రిడ్జిని కి సహకారం చేస్తానని హామీ ఇచ్చినది ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ న్యాయవాది శంకరయ్య ,మాజీ కౌన్సిలర్ మంచాల భాస్కర్ రెడ్డి. ఎస్ తిమ్మయ్య, మర్చంట్ అధ్యక్షుడు .గుబ్బ రజనీకాంత్ ,జెసి హుస్సేన్ అయ్య, తోట భూపాల్ ,ఆముదాల చందు, బుసగాని వెంకటేశ్వర్లు, బాల గౌడ్. లాయర్ శ్రీనివాసులు, మాధవరావు ,రామ్మూర్తి, రామస్వామి ,తోట వెంకట సురేష్ ,సిద్ధార్థ, కిరణ్, రాము రమేష్ .ఎన్ వెంకటసుబ్బయ్య. ఖలీల్ తోట మద్దిలేటి .నాగేందర్ రెడ్డి నూనెపల్లె ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ యువతకు " జర్మనీ"లో ఉద్యోగ అవకాశాలు.

**ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం. - నవంబర్ 2 తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం.**

**నెలకు రూ.2.60 లక్షలుపైబడి జీతం. -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబరు 24:**
రాష్ట్రంలోని మైనారిటీ యువతకు జర్మనీ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం నేతృత్వంలో కల్పిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థ( ఏపీ ఎస్ ఎస్ డి సి ), ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( ఓ ఎం సి ఏ పి ), ఐ ఈ ఎస్ ల సహకారంతో, జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల ఐటిఐ లేదా మూడు సంవత్సరాల ఎలక్ట్రిషియన్ ట్రేడ్ విద్యార్హతతో ఉత్తీర్ణత సాధించిన వారు జర్మనీ ఉద్యోగాలకు అర్హులన్నారు. వయో పరిమితి గరిష్టంగా 30 సంవత్సరాలు లోపు ఉన్నవారు,కనీసం రెండేళ్ల సంబంధిత ఎలక్ట్రిషియన్ పనులలో అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**నెలకు 2.60 లక్షలు పైబడిన జీతంతో ఉద్యోగాలు**

జర్మనీ దేశంలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి భారీగా జీతం ఉంటుందని మంత్రి ఫరూక్ తెలిపారు.

నెలకు 2,600 నుండి 2,700 యూరోలు ( భారత కరెన్సీలో రూ. 2.60 లక్షల నుండి రూ.2.70 లక్షలు) జీతం పొందవచ్చునని అన్నారు. రెండేళ్ల ఒప్పందం మేరకు జర్మనీలో ఉద్యోగాలు చేసుకోవడానికి వీలు ఉందని



తెలిపారు. ఒప్పందం ప్రకారం అదనపు పనికి అదనపు జీతం, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. జర్మనీలో అవసరమయ్యే అక్కడి స్థానిక గుర్తింపు, అనువాద ఖర్చులను యజమాని భరిస్తారని, వసతి,రాక (ఆరైవల్) సహాయంను అక్కడ యజమాని అందిస్తారని తెలిపారు. జర్మనీలో 6 నెలల ప్రొబేషన్ కాలం పూర్తయిన తర్వాత 1000 యూరోలు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు.

**నవంబర్ నుండి జర్మనీ భాష పై శిక్షణ.**

జర్మనీలో ఉద్యోగాలు పొందేందుకు అర్హులకు జర్మనీ భాషపై పట్టు సాధించేందుకు వీలుగా ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. దాదాపు 12 లేదా 14 వారాల పాటు జర్మన్ భాష లోని ఏ-1,ఏ-2 స్థాయిల వరకు క్లాస్ రూమ్ శిక్షణ ను తాత్కాలికంగా రాజమండ్రి లో ఏర్పాటు చేసి రోజుకి 8 గంటలపాటు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు ఖర్చును అభ్యర్థులే భరాయించాల్సి ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తు, శిక్షణ కోసం ఫీజు రూ.1.15 లక్షలు ను మూడు వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. విమాన,వీసా తదితర ఛార్జీలు కూడా అభ్యర్థు లు స్వయంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. జర్మనీలో ఉద్యోగాల కోసం నవంబర్ 2వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. చెల్లుబాటు అయ్యే పాస్ పోర్టు, గతంలో పనిచేసిన కంపెనీల నుండి రిలీవింగ్ లెటర్,సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మైనారిటీ అభ్యర్థులందరూ వారి యొక్క బయోడేటా స్కిల్ ఇంటర్నేషనల్ ఏపీ ఎస్ ఎస్ డి సి. ఇన్ కు ఆన్లైన్ ద్వారా పంపించాలని మంత్రి కోరారు. మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల అభ్యర్థులు 9988853335, 8712655686, 8790118349, 8790117279 సెల్ నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని, అర్హులైన మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## కొలికపూడి వ్యవహారంపై చంద్రబాబు అసహనం.. పల్లా అపాయింట్‌మెంట్ కోరిన కొలికపూడి!

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీలో చెలరేగిన వివాదం కొత్త మలుపు తీసుకుంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య నడుస్తున్న మాటల యుద్ధంపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసినప్పటికీ, ఈ వ్యవహారం సద్దుమణగడం లేదు. తాజాగా కొలికపూడి శ్రీనివాసరావు.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అపాయింట్‌మెంట్ కోరడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎంపీ కేశినేని చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే కొలికపూడి సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేయడంతో ఈ వివాదం ప్రారంభమైంది. విషయం చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన దుబాయ్ నుంచే పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి, వివాదంలో ఉన్న నేతలతో మాట్లాడాల్సిన అవసరం లేదని, ఎవరినీ పార్టీ కార్యాలయానికి పిలవవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఇంత సీరియస్‌గా ఉన్న తరుణంలో, ఆయనే స్వయంగా జోక్యం చేసుకోవద్దని చెప్పిన తర్వాత ఎమ్మెల్యే కొలికపూడి.. పల్లా అపాయింట్‌మెంట్ కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఘోర బస్సు ప్రమాదం లో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి.

**జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వి కావేరి ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్సు దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం, సుమారు 21 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు తెలుస్తోంది. 22 మంది ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగులగొట్టి గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ మరియు క్లీనర్ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నంద్యాల జిల్లా జనసేన పార్టీ తరుపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు,భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను



# బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్యాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళుతున్నారు. ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యలు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుమంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపొలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది.



తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుంద పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంద ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూ అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మన కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. క్షణమైనా ధమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాం నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమి చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోష మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగార ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరట మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూ అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వ తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అర దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగ చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అల బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధన వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నా పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు రుణా స్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైన వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారవే నిలబడుతోంది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చిత యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాల బంగారంలో పెట్టుబ దులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోంద విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చి పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 6 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగార మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కె మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అల పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు.

# ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

**ఐక్యరాజ్య సమితి పనితీరు అందుకు తగ్గట్లుగా లేదు**

**భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్**



**న్యూఢిల్లీ,అక్టోబర్24:** ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్య్ర సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

# మన మహిళల వద్ద 24 నుంచి 25వేల టన్నుల బంగారం

● **నెటిజన్ పోస్ట్‌పై స్పందించిన ఆనంద్ మహింద్రా**



**న్యూఢిల్లీ,అక్టోబర్24:** కొన్ని రోజులుగా భారత్‌లో బంగారం వార్తలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారత ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు పసిడి అంటే మక్కువ ఎక్కువ. వారివద్ద 24వేల నుంచి 25వేల టన్నుల బంగారం ఉందని, అది అమెరికా, జర్మనీ వంటి దేశాల వద్ద ఉన్న పుత్తడి కంటే ఎంతో ఎక్కువ అని ఓ నెటిజన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మంచి ఉద్దేశంతో పాటు ఆలోచింపజేసేలా ఉండే సందేశాలను ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. తాజాగా చిన్ననాటి అనుభవాన్ని నెటిజన్లతో పంచుకున్నారు. భారత ప్రజల ఐక్యతను ప్రతిబింబించిన సందర్భాన్ని వెల్లడించారు. ఓ నెటిజన్ వేసిన అంచనాకు సంబంధించి ఆనంద్ మహీంద్రా స్పందించారు. 'ఆకట్టుకునే గణాంకాలు' అంటూ బదులిచ్చిన ఆయన.. ఈ గణాంకాలు 60 ఏళ్ల క్రితం దేశ ప్రజల సాటిలేని దాతృత్వాన్ని గుర్తుచేస్తున్నాయి. 1962లో చైనాతో యుద్ధం నడుస్తోంది. అందుకు కావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిఫెన్స్ ఫండ్‌ను ఏర్పాటుచేసి, దేశ రక్షణ చర్యల కోసం బంగారం, ఆభరణాలు విరాళంగా ఇవ్వాలని పౌరులను కోరింది. ఈనాటి ధరల ప్రకారం వేల కోట్ల రూపాయల విలువైన పుత్తడిని సేకరించారు. ఒక్క పంజాబ్ నుంచే 252 కిలోల బంగారం విరాళంగా అందిందట. అప్పుడు నా వయసు ఏడు సంవత్సరాలు. ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరుతూ కొన్ని ప్రభుత్వ ట్రక్కులు ముంబయి వీధుల్లో తిరుగుతున్నాయి. అప్పుడు నేను మా అమ్మతో కలిసి బయటే నిలబడి ఉన్నాను. ఆ పిలుపు విన్న నా తల్లి బంగారు గాజులు, హారాలను ఒక గుడ్డలో చుట్టి ట్రక్కులోని వాలంటీర్లకు అందించింది. ఎంతో నిశ్శబ్దంగా తనకు ఉన్నంతలో దాతృత్వాన్ని చాటుకుంది. ఆ దృశ్యం నా మనసులో అలా ముద్రించుకుపోయింది. ఆ స్థాయిలో స్వచ్ఛంద ఉదారతను చాటుకునే సందర్భం మరొకటి ఉంటుందా..? అని అప్పుడప్పుడు ఆశ్చర్యం వేస్తుంటుంది. దేశం ఎలాంటి పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యం విధానపరమైన చర్యలపై మాత్రమే గాకుండా ప్రజల సమష్టి సంకల్పంపైనా ఆధారపడి ఉంటుంది. అందుకు ఇదొక ఉదాహరణ అని మహీంద్రా వెల్లడించారు.

ఈ విరాళాలు దేశభక్తిని చాటుకున్న సందర్భం మాత్రమే కాదని దేశ ప్రజల ఐక్యత, విశ్వాసానికి చిహ్నమని రాసుకొచ్చారు. ఇటీవల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు పెంచుకుంటోంది. ఆ నిల్వల మొత్తం 880 మెట్రిక్ టన్నులు దాటేసింది. గత నెల 26వ తేదీ నాటికి ఈ బంగారం విలువ 95.02 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8.36 లక్షల కోట్లు). ఆర్‌బీఐ వద్ద ఉన్న 700.24 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు ద్రవ్యంలో ఈ మొత్తం 13.5 శాతానికి సమానం. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ.లక్ష పైనే ఉన్న సంగతి తెలిసిందే.

# నేడే నాగుల చవితి పర్వదినం

## పుట్టలో పాలు పోయడం ఆచారం



హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారాలకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాములను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈ ఏడాది ఈ నాగుల చవితి ఈ నెల 25న అంటే శనివారం జరుపుకోనున్నారు. వ్యవసాయానికి దన్నుగా పాములు సహాయకారికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తింటాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో ఆలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా కూడా వేడుకను చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగ రోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతానప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చున్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయం లో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వరుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉంటాడట. అందుకే ఈ పవిత్రమైన నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు తొలగిపోతాయని నమ్మకం. అంతే కాకుండా ఈ రోజున సంతానం లేని దంపతులు నాగారాధన చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కూడా భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. నాగదోషం, రాహు కేతు దోషాలు ఉన్న వారు కూడా నాగుల చవితి రోజున నాగేంద్రుడిని పూజిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు.

# ఏపీకి తుపాను ముప్పు...

## అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి అనిత



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, ఈడీ దీపక్ తో పాటు ఇతర కీలక అధికారులు పాల్గొన్నారు. తుపాను సన్నద్ధత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై హోంమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రస్తుత పరిస్థితిని హోంమంత్రికి వివరించారు. నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం సోమవారానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో శనివారం భారీ వర్షాలు, ఆదివారం అతి భారీ వర్షాలు, సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో తుపాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రభావితమయ్యే జిల్లాల యంత్రాంగాన్ని తక్షణమే అప్రమత్తం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. "తుపాను కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడటమే మన ప్రథమ కర్తవ్యం. ఇందుకోసం ముందస్తు సహాయక చర్యలను పటిష్టంగా అమలు చేయాలి" అని హోంమంత్రి స్పష్టం చేశారు. సహాయక చర్యల నిమిత్తం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అవసరమైన ప్రాంతాలకు వెంటనే తరలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో 24/7 పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు, అధికారులకు చేరవేయాలని తెలిపారు.

# మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బు భరించలేనంత బాధను జయించాను





మైదానంలో అతడొక పరుగుల యంత్రం. క్రీజులోకి వచ్చాడంటే మెరుపు షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాడు. ఐపీఎల్‌లో ఎన్నో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన ఈ కుర్రాడు.. టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా అవతరించాడు. ఇటీవలే ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా.. జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు తిలక్ వర్మ .ఉత్కంఠ రేపిన ఫైనల్లో చిరస్మరణీయ ఆటతో అభిమానుల గుండెల్లో నిలిచిన తిలక్.. మూడేళ్ల క్రితం ప్రాణాంతకమైన జబ్బుతో బాధ పడ్డాడు. ఇప్పటివరకూ రహస్యంగానే ఉన్న ఈ విషయాన్ని 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్'అనే షోలో వెల్లడించాడీ చిచ్చరపిడుగు. ఇంతకూ ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డాడో తెలుసుకుందాం.పొట్టి క్రికెట్‌లో దూకుడే కాదు పరిస్థితులకు తగ్గట్టు ఆడడం ఎంతో ముఖ్యం. అవసరాన్ని బట్టి గేర్ మార్చి.. మ్యాచ్ విన్నర్‌గా నిలిచే ఆటగాళ్లు కొందరే. అలాంటి వాళ్లలో తిలక్ వర్మ ఒకడు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో పరుగలు వరద పారించిన ఈ యువకెరటం.. టీమిండియా తరఫున హ్యాట్రిక్ టీ20 శతకాలతో చరిత్ర సృష్టించాడు. ఆటే కాదు ఫిట్‌నెస్‌లోనూ తిరుగులేని తిలక్.. గడ్డు రోజుల్ని ఎదుర్కొన్నాడు. 2022లో భారత ఏ జట్టుతో పాటు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాడీ యంగ్ క్రికెటర్.తొలి అనధికారిక టెస్టులో విధ్వంసక బ్యాటింగ్ చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 33 బంతుల్లోనే సెంచరీ కొట్టేశాడు. అయితే.. ఆ తర్వాత ఒక్కసారిగా అనారోగ్యంతో ఇబ్బంది పడ్డాడు. అప్పటిదాకా దంచేసిన అతడు 101ఆ సమయంలో ముంబై ఇండియన్స్ సహ యజమాని ఆకాశ్ అంబానీ.. బీసీసీఐ ఎంతో సహకరించారు. వెంటనే ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందించారు. వారి సాయాన్ని నేను మరువలేను అంటున్నాడీ ఆసియా కప్ హీరో.'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్' అనే టీవీ షోలో హోస్ట్ గౌరవ్ కపూర్ తో మాట్లాడుతూ సంచలన విషయాలు పంచుకున్నాడు తిలక్. 'నా మొదటి ఐపీఎల్ తర్వాత ఆరోగ్య సమస్యలు మొదలయ్యాయి. అయితే.. నేను ఫిట్‌గా ఉండేందుకు ప్రాధాన్యం ఇచ్చేవాడిని. కానీ, నా వల్ల కాలేదు.ఐస్ బాత్ మాత్రమే చేసేవాడిని. అయితే.. నా శరీరానికి కోలుకు నేందుకు తగినంత సమయం ఇవ్వ లేదు. విశ్రాంతి తీసుకోవాల్సిన రోజుల్లోనూ జిమ్‌కు వెళ్లేవాడిని. ఫలితంగా కండరాల మీద ఒత్తిడి పెరిగి.. ముక్కలవ్వసాగాయి. ఫలితం గా. నరాలు చాలా గట్టిగా మారేవి. అప్పుడు నేను బంగ్లాదేశ్‌లో ఏ జట్టుతో అనధికారిక టెస్టు ఆడుతున్నా. కండరాల నొప్పిని భరిస్తూనే సెంచరీ కొట్టాను. కానీ, శతకం తర్వాత నా కళ్లు మసకగా మారాయి.నా చేతి వేళ్లు ఎటూ కదల్చడానికి వీల్లేకుండా బిగుసుకుపోయాయి. అప్పుడు నేనొక బండరాయిలా మారినట్టు అనిపించింది. దాంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాను.. డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాక చేతుల నుంచి గ్లోవ్స్ రాకపోవడంతో కత్తిరించారు. నా పరిస్థితి తెలియగానే ముంబై ఇండియన్స్ నుంచి ఆకాశ్ ఫోన్ చేసి ఆరా తీశాడు. అప్పటి బీసీసీఐ కార్యదర్శి జై షాతో ఆయనే మాట్లాడి వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. నన్ను పరీక్షించిన వైద్యులు ముందే అస్పత్రికి రావాల్సిందని.. ఇంకొంచెం ఆలస్యం చేసి ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉండేవని, ప్రాణాపాయం ఉండేదని అన్నారు. నరాల ద్వారా ఇంజక్షన్ ఇవ్వాలని చూశారు. కానీ. చేతులు గట్టిగా మారడంతో సూదులు విరిగిపోయేవి. ఆ సమయంలో నన్ను అమ్మ ఎంతో బాధ పడింది. కానీ.. వైద్యుల మెరుగైంది. కొన్ని నెలలు విశ్రాంతి తీసుకున్నాక ఎన్‌సీఏలో ఫిట్‌నెస్ సాధించాను' అని తిలక్ తన జీవితంలోని క్లిష్టమైన రోజులను ఎదుర్కొన్న తీరును వివరించాడు.

# మూడో వన్డేకు ఎడ్వర్డ్స్ టీ20ల్లోకి మ్యాక్స్‌వెల్



సిడ్నీ: ఇండియాతో ఆదివారం సిడ్నీలో జరిగే మూడో వన్డేకోసం ఆస్ట్రే లియా జట్టు మార్పులు చేసింది. న్యూ సౌత్‌వేల్స్ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్‌ను జట్టులోకి తీసుకున్నది. ఇక రెండు జట్ల మధ్య జరిగే టీ20ల కోసం గ్లెన్ మ్యాక్స్‌వెల్, బెన్ డ్వార్షియస్ కు కూడా అవకాశం ఇచ్చింది. మరో ఫాస్ట్ బౌలర్ మహలి బియర్డ్‌మ్యాన్‌కు కూడా టీ20ల్లోకి తీసుకు న్నారు. ఆటగాళ్ల మార్పు గురించి క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన చేసింది. వన్డే బృందం నుంచి మార్నస్ లబుషేన్‌ను కూడా తప్పిస్తున్నట్లు పేర్కొ న్నది. క్వీన్స్‌ల్యాండ్ షెఫీల్డ్ టోర్నీలో పాల్గొనేందుకు అతనికి పర్మిషన్ ఇచ్చారు.జోష్ హేజిల్‌వుడ్, సీన్ అబ్బాట్ .. టీ20 సిరీస్‌లో చివరి మ్యా చ్‌లను మిస్‌కానున్నారు. హేజిల్‌వుడ్ కేవలం తొలి రెండు టీ20లను మా త్రమే ఆడనున్నారు. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఆడిన మాథ్యూ కుహ నేమాన్.. రెండో వన్డేకు మిస్ అయ్యాడు. జంపా జట్టులోకి రావడంతో అతన్ని తప్పించారు. అయితే సిడ్నీలో జరిగే మూడో వన్డేకు మళ్లీ అతన్ని తీసుకున్నారు. అదనపు వికెట్ కీపర్‌గా జోష్ ఫిలిప్‌ను తీసుకున్నారు. మ్యాక్స్‌వెల్ చివరి మూడు టీ20 మ్యాచుల్లో ఆడనున్నాడు. 20 ఏళ్ల బౌలర్ బియర్డ్‌మ్యాన్‌ను చివరి మూడు టీ20 మ్యాచ్‌లకు ఎంపిక చేశారు. దేశవాళీ లీగ్ మ్యాచుల్లో బియర్డ్‌మ్యాన్ సంచలనం సృష్టిస్తున్నాడు. దీంతో అతనికి జాతీయ జట్టులో అవకాశం కల్పించనున్నారు. ఇటీవల ఇండియా ఏతో జరిగిన సిరీస్‌లో ఆస్ట్రేలియా ఏ తరపున ఎడ్వర్డ్స్ రాణించాడు. దీంతో అతనికి మూడో వన్డే కోసం పిలుపు ఇచ్చారు.

# అడిలైడ్‌లోనూ అదే తీరు



17 ఏళ్లుగా అడిలైడ్‌లో భారత జట్టుకు ఓటమి లేదు.. పైగా ఇక్కడ వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన అనుభవం.. అంతేకాకుండా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అచ్చొచ్చిన మైదానం. ఇన్ని అనుకూలతల మధ్య రెండో వన్డే బరిలోకి దిగిన టీమిండియా కచ్చితంగా నెగ్గి సిరీసలో నిలుస్తు ందనుకున్న ఆశలు అడియాశలే అయ్యాయి. రోహిత్ ఆకట్టుకున్నా, విరాట్ రెండోసారీ డకౌట్ కాగా.. అటు వరుసగా రెండు విజయాలతో ఆతిథ్య ఆసీస్ జట్టు సిరీస్ కూడా దక్కించుకుంది. అడిలైడ్: అత్యంత పటిష్టమైన జట్టుతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియాకు మరో పరాభవం. ఒత్తిడిని అధిగమిస్తూ వెటరన్ స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (73) బ్యాటింగ్‌లో చెలరేగినా.. బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేక పోయారు. ఫలితంగా గురువారం జరిగిన రెండో వన్డేలో ఆసీస్ రెండు వికెట్ల తేడాతో నెగ్గింది. అలాగే మూడు వన్డేల ఈ సిరీసను మరో మ్యాచ్ ఉండగానే 2-0తో దక్కించుకుంది. నామమాత్రపు ఆఖరి వన్డే శనివారం సిడ్నీలో జరుగుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (61), అక్షర్ పటేల్ (44), హర్షిత్ (24 నాటౌట్) రాణించారు. స్పిన్నర్ ఆడమ్ జంపాకు నాలుగు, పేసర్లు బార్ట్‌లెట్‌కు మూ డు, స్టార్క్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఆసీస్ 46.2 ఓవర్లలో 265/8 స్కోరుతో గెలిచింది. షార్ట్ (74), కూపర్ (61 నాటౌట్) అదరగొట్టారు. సుందర్, అర్ష్‌దీప్, హర్షిత్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఆడమ్ జంపా నిలిచాడు.కూపర్ అజేయంగా..: ఈ పిచ్‌పై 265 పరుగుల ఛేదన కష్టమే అనిపించినా వన్‌డౌన్ బ్యాటర్ మాథ్యూ షార్ట్, మిడిలార్డర్‌లో 22 ఏళ్ల కూపర్ కనోలీ, ఓవెన్ సులువు చేశారు. భారత బౌలర్లు చివర్లో వికెట్లు తీసి ఉత్కంఠ నెలకొల్పినా.. ఛేదనకు పుష్కలంగా బంతులు మిగిలి ఉండడంతో ఆసీసకు ఇబ్బంది ఎదురుకాలేదు. ఓపెనర్లు హెడ్ (28), మార్ష్ (11) విఫలమయ్యారు. అయితే షార్ట్ మాత్రం రెన్షా (30)తో మూడో వికెట్‌కు 55, కూపర్‌తో ఐదో వికెట్‌కు 55 రన్స్ జోడించి 36వ ఓవర్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత కూపర్ బాధ్యత తీసుకుని హాఫ్ సెంచరీతో అజేయంగా నిలిచాడు. ఓవెన్ సహకారంతో ఆరో వికెట్‌కు 59 పరుగులు జోడించాడు. చివర్లో విజయానికి 34 బంతుల్లో 10 రన్స్ కావాల్సిన వేళ 2 వికెట్లు కోల్పోయినప్పటికీ.. కూపర్ మరో 22 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.ఆదుకున్న రోహిత్-శ్రేయాస: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ స్కోరు 250 దాటగలిగిందంటే రోహిత్ శర్మ పోరాటమే కారణం. అతడికి శ్రేయాస్ సహకరించడంతో మూడో వికెట్‌కు 118 పరుగులు సమకూరాయి. అయితే ఆరంభంలో రోహిత్ తీవ్రంగా తడబడ్డాడు. తానెదుర్కొన్న తొలి 32 బంతుల్లో కేవ లం 8 పరుగులే చేయడంతో పాటు మూడుసార్లు అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అటు పేసర్ బార్ట్‌లెట్ ఏడో ఓవర్‌లో కెప్టెన్ గిల్ (8), విరాట్ (0)ల వికెట్లు తీయడంతో భారత్ తీవ్ర ఒత్తిడిలో పడింది. ఈ దశలో రోహిత్‌కు శ్రేయాస్ జత కట్టాడు. ఆ తర్వాత రోహిత్ 19వ ఓవర్‌లో రెండు సిక్సర్లు, శ్రేయాస్ ఫోర్‌తో 17 రన్స్ రాబట్టారు. ఇదే క్రమంలో ఇద్దరూ తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. అయితే వీరు స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరగా, అటు హాజెల్‌వుడ్ మధ్య ఓవర్లలో రన్స్‌ను కట్టడి చేశారు. అక్షర్ బౌండరీలతో ఆకట్టుకున్నా మరో ఎండ్ నుంచి సహకారం అందలేదు. ఒకే ఓవర్‌లో అక్షర్, నితీశ్ (8)లను జంపా పెవిలియన్‌కు చేర్చడంతో భారీ స్కోరుపై ప్రభావం పడింది. కానీ తొమ్మిదో వికెట్‌కు హర్షిత్-అర్ష్‌దీప్ (13) జోడీ 37 పరుగులు జత చేయడంతో సవాల్ విసిరే స్కోరందుకుంది.

# దేశంలో డిజిటల్ పేమెంట్స్ హవా




గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం వెల్లడించింది. 2024లో జరిగిన చెల్లింపుల్లో 99.7 శాతం లావాదేవీలు నెఫ్ట్, ఐఎంపీఎస్, ఆర్టీజీఎస్, నాచ్, డెబిట్-క్రెడిట్ కార్డులు, యూపీఐ, ఇతర ప్రీ-పెయిడ్ పేమెంట్ సాధనాల వంటి డిజిటల్ పేమెంట్ వేదికల ద్వారానే జరిగినట్టు తెలియజేసింది. మొత్తం లావాదేవీల విలువలో వీటన్నిటి వాటా 97.5 శాతంగా ఉన్నట్టు సెంట్రల్ బ్యాంక్ వివరించింది. చెక్కుల రూపంలో జరిగిన చెల్లింపుల విలువ 2.3 శాతంగా ఉన్నట్టు పేర్కొన్నది. దీంతో నగదు లావాదేవీల విలువ కేవలం 0.2 శాతానికే పరిమితమైనట్టు తేలింది.ఈ ఏడాదిలోనూ.అర్ధ వార్షిక పేమెంట్ సిస్టమ్ రిపోర్ట్-జూన్ 2025 పేరిట ఆర్బీఐ విడుదల చేసిన తాజా నివేదికలో ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లోనూ డిజిటల్ పేమెంట్స్‌దే హవా కొనసాగినట్టు రుజువైంది. ఇక వీటిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాటానే 85 శాతం (10,637 కోట్లు)గా ఉండటం గమనార్హం. అయితే మొత్తం లావాదేవీల విలువలో వీటి వాటా 9 శాతమే (రూ.143.3 లక్షల కోట్లు). గత ఏడాది ఇవి వరుసగా 17,221 కోట్లు, రూ.246.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2019లో రూ.18.4 లక్షల కోట్ల విలువైన 1,079 కోట్ల లావాదేవీలు జరిగాయి. కాగా, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్) సిస్టమ్ ద్వారా జరిగిన చెల్లింపుల విలువ అత్యధికంగా 69 (రూ.1,079.2 లక్షల కోట్లు) శాతంగా ఉన్నది. అయినప్పటికీ లావాదేవీల సంఖ్య 0.1 శాతం (16.1 కోట్లు) మాత్రమే. దీంతో భారీ లావాదేవీలకు ఆర్టీజీఎస్‌నే అంతా ఎంచుకుంటున్నట్టు స్పష్టమవుతున్నది. చిన్న పేమెంట్స్ అన్నీ యూపీఐ ద్వారానే ఎక్కువగా జరుగుతుండటంతో సంఖ్యాపరంగా లావాదేవీల్లో ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆర్బీఐ వర్గాలు చెప్తున్నాయి. ఇదిలావుంటే నిరుడు లావాదేవీల్లో ఆర్టీజీఎస్‌వి 29.5 కోట్లుగా ఉన్నాయి. వీటి విలువ రూ.1,938.2 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 14.8 కోట్లు, రూ.1,388.7 లక్షల కోట్లుగా ఉన్నాయి.

# మీరు నిద్రపోతున్నా మీ సంపద పెరగాలి



ఉద్యోగాలతో సంతృప్తి లేనివారు, ఇంట్లోనే ఉంటూ డబ్బు సంపాదించాలనుకునే వారి కోసం ఈ ఐడియాలు. మీరు నిద్రపోతున్నా కూడా ఆదాయం వచ్చే టాప్ 5 ఆన్‌లైన్ వ్యాపార ఆలోచనలను ఈ కథనం అందిస్తుంది. డ్రాప్‌షిప్పింగ్, డిజిటల్ ఉత్పత్తులు, అఫ్లియే టెడ్ మార్కెటింగ్ వంటి మార్గాలతో మీ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందండి.చాలా మంది ఉద్యోగాలు చేస్తుంటారు. కానీ, అందులో వారికి సంతృప్తి ఉండదు. ఇష్టంలేకపోయినా.. కుటుంబం కోసం తప్పక ఉద్యోగాలు చేస్తుంటారు. కొత్తగా ఏదైనా చేయాలి? డబ్బు బాగా సంపాదించాలనే ఆలోచన ఉన్న వారి కోసం ఈ ఐడియా. మీరు చేసే వ్యాపారం ఎలా ఉండాలంటే.. మీరు నిద్రపోతున్నా కూడా మీ సంపద పెరుగుతూ ఉండాలి అలాంటి టాప్ 5 ఆన్‌లైన్ బిజినెస్‌లు ఏంటో ఇప్పుడు చూద్దాం.చాలా మంది ఉద్యోగాలు చేస్తుంటారు. కానీ, అందులో వారికి సంతృప్తి ఉండదు. ఇష్టంలేకపోయినా.. కుటుంబం కోసం తప్పక ఉద్యోగాలు చేస్తుంటారు. కొత్తగా ఏదైనా చేయాలి? డబ్బు బాగా సంపాదించాలనే ఆలోచన ఉన్న వారి కోసం ఈ ఐడియా. మీరు చేసే వ్యాపారం ఎలా ఉండాలంటే. మీరు నిద్రపోతున్నా కూడా మీ సంపద పెరుగుతూ ఉండాలి అలాంటి టాప్ 5 ఆన్‌లైన్ బిజినెస్‌లు ఏంటో ఇప్పుడు చూద్దాం .డ్రాప్‌షిప్పింగ్.. దీనిలో మీరు ఎటువంటి వస్తువులను కొనుగోలు చేయకుం డానే ఇ-కామర్స్ వ్యాపారం చేయవచ్చు. మీరు షాపింగ్ సైట్ నడుపుతుంటే, స్టాక్, డెలివరీ గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి డ్రాప్‌షిప్పింగ్ మంచి ఎంపిక. మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించాలి. ఇందులో మీరు ఉత్పత్తులను జాబితా చేయాలి. కస్టమర్ ఆర్డర్ చేసినప్పుడు, మూడవ పక్షం వస్తువులను డెలివరీ చేస్తుంది, ఆదాయం మీ ఖాతాకు వస్తుంది.డ్రాప్‌షిప్పింగ్.. దీనిలో మీరు ఎటువంటి వస్తువులను కొనుగోలు చేయకుండానే ఇ-కామర్స్ వ్యాపారం చేయవచ్చు. మీరు షాపింగ్ సైట్ నడుపుతుంటే, స్టాక్, డెలివరీ గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి డ్రాప్‌షిప్పింగ్ మంచి ఎంపిక. మీరు ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించాలి. ఇందులో మీరు ఉత్పత్తులను జాబితా చేయాలి. కస్టమర్ ఆర్డర్ చేసినప్పుడు, మూడవ పక్షం వస్తువులను డెలివరీ చేస్తుంది, ఆదాయం మీ ఖాతాకు వస్తుంది.అఫ్లియేటెడ్ మార్కెటింగ్.. కమిషన్ లభిస్తుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా ఇతర సైట్‌లు దానికి మంచి కమిషన్ ఇస్తాయి. అఫ్లియేటెడ్ మార్కెటింగ్.. ఇంటి నుండి డబ్బు సంపాదించడానికి అఫ్లియేటెడ్ మార్కెటింగ్ అత్యంత ప్రాచుర్యం పొందిన మార్గం. మీరు మీ బ్లాగ్, యూట్యూబ్ ఛానల్, సోషల్ మీడియా లేదా వాట్సాప్ గ్రూప్‌లో కొన్ని బ్రాండ్‌ల ఉత ్పత్తుల లింక్‌లను షేర్ చేయవచ్చు. దాని ఆధా ంగా షాపింగ్ తర్వాత మీకు మంచి కమిషన్ లభిస్తుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా ఇతర డిజిటల్ ఉత్పత్తులు.. మీరు ఫైనాన్స్, ఫిట్ నెస్, విద్య, వ్యక్తిత్వ వికాసం లేదా మరేదైనా నిపుణులైతే, ఒక ఇ-బుక్‌ను సృష్టించండి, ఆన్ లైన్ కోర్సును సృష్టించండి, దానిని అమ్మండి. ఈ కంటెంట్ సృష్టించబడిన తర్వాత, ఈ కంటెంట్ మీకు సంపాదించడానికి అవకాశం ఇస్తుంది. నోషన్, కాన్వా లేదా గూగుల్ డాక్స్ సహాయంతో డిజిటల్ ఉత్పత్తులను సృష్టించ వచ్చు. వాటిని గమ్రోడ్, పేహిప్ లేదా ఉడెమీ వంటి ప్లాట్‌ఫామ్‌లలో విక్రయించవచ్చు.డిజైన్లు ఆసక్తి కలిగి ఉంటే, టీ-షర్టు డిజైన్లు, పోస్టర్లు, కాఫీ మగ్‌లు, మొబైల్ కవర్ల కోసం ప్రింట్ ఆన్ డిమాండ్ మీకు మంచి ఎంపిక. మీరు ఈ డిజైన్లను అప్‌లోడ్ చేసి ప్రింటిఫై, జాజిల్ లేదా టీస్ప్రింగ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో అమ్మవచ్చు. మీరు డిజైన్ బండిల్స్‌ను సృష్టించి ఆన్‌లైన్‌లో అమ్మవచ్చు.డిజైన్లు అమ్మండి.. మీరు డిజైన్లను సృష్టించడంలో ఆసక్తి కలిగి ఉంటే, టీ-షర్టు డిజైన్లు, పోస్టర్లు, కాఫీ మగ్‌లు, మొబైల్ కవర్ల కోసం ప్రింట్ ఆన్ డిమాండ్ మీకు మంచి ఎంపిక. మీరు ఈ డిజైన్లను అప్‌లోడ్ చేసి ప్రింటిఫై, జాజిల్ లేదా టీస్ప్రింగ్ వంటి ప్లాట్ ఫామ్‌లలో అమ్మవచ్చు. మీరు డిజైన్ బండి ల్స్‌ను సృష్టించి ఆన్‌లైన్‌లో అమ్మవచ్చుస్టాక్ కంటెంట్ అమ్మండి.. మీరు ఫోటోగ్రాఫర్ , సంగీతకారుడు లేదా వీడియోగ్రాఫర్ అయితే, మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లలో మీ సృజనాత్మ తను ప్రదర్శించవచ్చు. వినియోగదారులు మీ ఫోటో లేదా ఆడియోను కొనుగోలు చేస్తే, మీకు డబ్బు లభిస్తుంది. మీరు సాధనాలను ఉపయోగించి కంటెంట్‌ను కూడా అమ్మవచ్చు. స్టాక్ కంటెంట్ అమ్మండి.. మీరు ఫోటోగ్రాఫర్ , సంగీతకారుడు లేదా వీడియోగ్రాఫర్ అయితే, మీరు వంటి ప్లాట్‌ఫామ్‌లలో మీ సృజనాత్మ కతను ప్రదర్శించవచ్చు. వినియోగదారులు మీ ఫోటో లేదా ఆడియోను కొనుగోలు చేస్తే, మీకు డబ్బు లభిస్తుంది. మీరు సాధనాలను ఉపయోగించి కంటెంట్‌ను కూడా అమ్మవచ్చు.

# పతంజలి క్రెడిట్ కార్డు




యోగా గురువు రాందేవ్ బాబా నేతృత్వంలోని పతంజలి గ్రూప్ ఇప్పుడు కేవలం ఆయుర్వేద ఉత్పత్తులకే పరిమితం కావడం లేదు. తమ కస్టమర్లను డిజిటల్ చెల్లింపుల వైపు ప్రోత్సహించడంలో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆర్బీఎల్ బ్యాంక్‌లతో కలిసి పతంజలి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులను మార్కెట్లో విడుదల చేసింది. ఈ కార్డులు పతంజలి స్టోర్లలో షాపింగ్ చేసే వినియోగదారులకు ప్రత్యేక డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్, రివార్డులను అందిస్తాయి. దీన్ని ద్వారా పతంజలి తమ కస్టమర్లకు ప్రతి కొనుగోలుపై అదనపు ప్రయోజనాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంక్ సహకారంతో పతంజలి గోల్డ్, ప్లాటినం అనే రెండు రకాల కార్డులను అందిస్తోంది. పతంజలి స్టోర్లలో షాపింగ్ చేసేవారికి ఈ రెండు కార్డులు ప్రతి నెలా 10శాతం క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. గోల్డ్ కార్డుపై మొదటి లావాదేవీపై స్వాగత రివార్డ్ పాయింట్లు లభిస్తాయి. అదనంగా విమానాశ్రయ లాంజ్ యాక్సెస్, హోటల్ బసలు, సినిమా టిక్కెట్లపై డిస్కౌంట్లు వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయి.ఆయుర్వేదం నుండి బ్యాంకింగ్ వరకు పతంజలి తన కస్టమర్లకు అద్భుతమైన సేవలను అందిస్తుంది. ఈ విషయంలో కంపెనీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఈ క్రెడిట్ కార్డులు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి రివార్డులు, క్యాష్ బ్యాక్ అందిస్తాయి. పతంజలి క్రెడిట్ కార్డుల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాంఆయుర్వేదం నుండి బ్యాంకింగ్ వరకు పతంజలి తన కస్టమర్లకు అద్భుతమైన సేవలను అందిస్తుంది. ఈ విషయంలో కంపెనీ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఈ క్రెడిట్ కార్డులు రోజువారీ కొనుగోళ్లకు సంబంధించి రివార్డులు, క్యాష్ బ్యాక్ అందిస్తాయి. పతంజలి క్రెడిట్ కార్డుల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం ప్లాటినం కార్డుకు వార్షిక రుసుము ఉన్నప్పటికీ ఒక నిర్దిష్ట వార్షిక ఖర్చు పరిమితిని చేరుకుంటే ఈ ఛార్జీని రద్దు చేస్తారు. భాగస్వామ్యంతో రూపే సెలక్ట్, రూపే ప్లాటినమ్ కార్డులు అందుబాటులోకి వచ్చాయి. ఇవి పతంజలి స్టోర్లతో పాటు ఇతర వ్యాపార ప్రాంతాలలో కూడా రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. ఈ కార్డులతో మొదటి లావాదేవీపై 300 కి పైగా రివార్డ్ పాయింట్లు లభిస్తాయి. పతంజలి స్టోర్లలో రూ.2,500 కంటే ఎక్కువ కొనుగోళ్లపై కస్టమర్లు 2శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు. ఈ కార్డులు సమగ్ర బీమా కవరేజ్, 300 కి పైగా బిజినెస్ ఆఫర్ల నుండి ప్రయోజనాలను కూడా అందిస్తాయి.స్వదేశీ సమృద్ధి కార్డుదారులకు బోనస్:పతంజలి స్వదేశీ సమృద్ధి కార్డును ఉపయోగిస్తున్న కస్టమర్ల కోసం ప్రత్యేక ప్రయోజనం ఉంది. %ూ%పతంజలి క్రెడిట్ కార్డుతో చేసే రీఛార్జ్‌లు లేదా లావాదేవీలపై వీరికి అదనంగా 5-7శాతం క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. సాధారణ పతంజలి కస్టమర్‌లు ప్రతి కొనుగోలుపై మరింత ఎక్కువ ప్రయోజనాలు పొందేలా ఈ ఫీచర్ రూపొందించబడింది



# సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో..

## ‘అఖండ-2’ బ్లాస్టింగ్ రోర్ వీడియో విడుదల

సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో... ఏ సౌండ్‌కు నవ్వుతానో... ఏ సౌండ్‌కు నరుకుతానో నాకే తెలియదు.. కొడకా.. ఊహకు కూడా అందదు.. అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పిన మాస్ అండ్ పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో అఖండ-2 తాండవం బ్లాస్టింగ్ రోర్ వీడియో నందమూరి అభిమానులను విశేషంగా అలరిస్తోంది. శుక్రవారం బ్లాస్టింగ్ రోర్ పేరిట అఖండ-2 మేకర్స్ ఓ వీడియోను విడుదల చేశారు. 56 సెకన్ల పాటు కొనసాగిన ఈ బ్లాస్టింగ్ వీడియోలో బాలకృష్ణ మోస్ట్ మాసివ్ సంభాషణలు సోషల్ మీడియాలో ఇప్పటికే హల్‌చల్ చేస్తున్నాయి. డిసెంబరు 5న థియేట్రికల్ రిలీజ్ కానున్న ఈ చిత్రానికి మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను నిర్దేశకుడు. రామ్ ఆచంట, గోపి ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని నందమూరి ప్రజెంట్స్ లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇంతకు ముందు బాలకృష్ణ, బోయపాటి కలయికలో వచ్చిన విజయవంతమైన చిత్రం ‘అఖండ’కు సీక్వెల్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన రావడంతో చిత్రంపై మరింత అంచనాలు పెరిగాయి. తమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా ముఖ్యపాత్రల్లో కనిపిస్తారు.

# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. ’ఉప్పెన’ ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఆడియోతోనే అదరగొట్టారు...

## ‘స్పిరిట్’ గ్లింప్స్ వచ్చేసింది!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న ‘స్పిరిట్’ సినిమా నుంచి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం రాత్రి చిత్ర బృందం ‘ది సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిల్మ్ స్పిరిట్’ పేరుతో ఒక ప్రత్యేకమైన గ్లింప్స్‌ను విడుదల చేసింది. విజువల్స్ లేకుండా కేవలం ఆడియోతోనే సినిమాపై అంచనాలను ఆకాశాన్నంటిచింది ఈ గ్లింప్స్. 1 నిమిషం 31 సెకన్ల నిడివి ఉన్న ఈ సౌండ్ గ్లింప్స్‌లో, ఒక ఐపీఎస్ అధికారి అయిన ప్రభాస్‌ను అరెస్ట్ చేస్తున్న సన్నివేశాన్ని కేవలం సంభాషణలు, శబ్దాల ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారు. “వీడి గురించి విన్నాను%ౌ% యూనిఫాం ఉన్నా లేకపోయినా బిహేవియర్‌లో తేడా ఉండదు%ౌ% చూద్దాం ఈ ఖైదీ యూనిఫాంలో ఎలా ఉంటాడో!” అంటూ ప్రకాశ్ రాజ్ చెప్పే వాయిస్ ఓవర్, సందీప్ వంగా మార్క్ రైటింగ్‌ను గుర్తుచేసింది. ఇక ఈ గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది చివర్లో ప్రభాస్ చెప్పిన డైలాగ్. “మిస్టర్ సూపరింటెండెంట్%ౌ% నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది%ౌ%” అంటూ ఆయన చెప్పిన ఒక్క డైలాగ్‌తోనే ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంత తీవ్రంగా, మొరటుగా ఉండబోతుందో స్పష్టమైంది. ఈ డైలాగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినిమా సౌండ్ డిజైన్‌పై మాట్లాడిన చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. “సాధారణంగా సినిమా షూటింగ్ పూర్తయ్యాక నేపథ్య సంగీతం అందిస్తారు. కానీ ‘స్పిరిట్’ కోసం మేం షూటింగ్‌కు ముందే 70 శాతం సౌండ్‌ట్రాక్‌ను సిద్ధం చేశాం. ఆ సౌండ్ ఆధారంగానే షాట్లను చిత్రీకరించబోతున్నాం” అని తెలిపారు. భారతీయ సినీ చరిత్రలో ఇదొక అరుదైన ప్రయోగమని సినీ వర్గాలు అంటున్నాయి. టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాలో వివేక్ ఒబెరాయ్, త్రిప్తి దిమ్రీ, ప్రకాశ్ రాజ్, కాంచన కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా, త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఇక, ప్రస్తుతం ప్రభాస్ ‘ది రాజా సాబ్’, ‘ఫౌజీ’ సినిమాలతో బిజీగా ఉన్నారు. వీటితోపాటు త్వరలోనే ‘స్పిరిట్’ షూటింగ్‌లో పాల్గొననున్నారు. ఈ చిత్రాన్ని 2026లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.





# శర్వా.. లుక్ మామూలుగా లేదుగా!

టాలీవుడ్ లో పెద్దగా గాసిప్స్ కు చోటివ్వని అతికొద్ది మంది హీరోలలో శర్వానంద్ ఒకరు. ఏదైనా సినిమా వస్తే తప్ప బయట కనిపించడు. నటుడిగా విభిన్నమైన కథలు, పాత్రలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. కానీ, ఈసారి సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ మాత్రం అందరినీ ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది. లేటెస్ట్ ఫోటోషూట్‌కు సంబంధించిన కొన్ని స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తున్నాయి. ఎప్పుడూ చాలా డీసెంట్‌గా, క్లాసీగా కనిపించే శర్వానంద్, ఈసారి పూర్తిగా రూట్ మార్చాడు. ఆయన షేర్ చేసిన ఫోటోలు బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లో ఉన్నాయి. అన్నింటిలోనూ ఆయన షర్ట్‌లెస్ లుక్‌లో కనిపించడం విశేషం. ఫిట్‌గా మారిన బాడీ, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శర్వా చాలా స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తున్నాడు. ఈ మేకోవర్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఈ ఫోటోలు కేవలం ఒక సాధారణ ఫోటోషూట్ లా అనిపించడం లేదు. దీని వెనుక ఏదో బలమైన కారణమే ఉండి ఉంటుందనిపిస్తోంది. ముఖ్యంగా, ఆయన రీసెంట్‌గా అనౌన్స్ చేసిన ‘బైకర్’ సినిమా కోసం ఈ రేంజ్‌లో ట్రాన్స్‌ఫార్మ్ అయ్యాడా అనే చర్చ మొదలైంది. ఆ సినిమాలో డర్ట్ బైక్ రేసర్‌గా కనిపించనున్నాడు కాబట్టి, దానికి తగ్గట్టుగా ఫిజిక్‌ను రెడీ చేసుకుని ఉంటాడని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. ఈ డెడికేషన్ చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతే కాకుండా రీసెంట్ గా శర్వా OMI% పేరుతో ఒక బ్రాండ్ ను స్టార్ట్ చేశారు. ఇక దాని లోగో కూడా ఫొటో షూట్ లో హైలెట్ అయ్యింది. ఈ పోస్ట్ పెట్టిన క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెటిజన్లు, ఫ్యాన్స్ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డితో నటుడు నారా రోహిత్ భేటీ



ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డితో ప్రముఖ నటుడు, ఎపి సిఎం చంద్రబాబునాయుడి సోదరుడి కుమారుడు నారా రోహిత్ సమావేశం అయ్యారు. ఈనెల 30న జరిగే తన వివాహానికి రావాలని నారా రోహిత్ సిఎం రేవంత్‌ను ఆహ్వానించారు. కాగా, నటి శిరీషను నారా రోహిత్ ఈనెల 30న పెళ్లి చేసుకోబుతున్న సంగతి తెలిసిందే. నేటి నుంచి మొదలయ్యే హల్దీ వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 26వ తేదీన పెళ్లికొడుకు వేడుక, 28వ తేదీన మెహందీ వేడుక జరగనుండగా 30వ తేదీన రాత్రి 10.35 గంటలకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు సమక్షంలో వారి వివాహం జరగనుంది. వివాహానికి అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, ఈ వేడుకలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడుతో సహా, పలువురు మంత్రులు, అన్ని పార్టీల ముఖ్య నేతలు, పలువురు సినీ ప్రముఖులు హాజరు కానున్నారు.

# జీవితంలో ముందుకెళ్లాలంటే అది కూడా ముఖ్యమే!

చాలా మంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలో ఉండే మానసిక ఒత్తిళ్ల గురించి అప్పుడప్పుడు పలు ఇంటర్వ్యూలలో బయటపెడుతూ ఉంటారు. అలా తాజాగా బాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా రాణిస్తున్న సారా అలీ ఖాన్ కూడా మానసిక శ్రేయస్సు గురించి తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. “బాలీవుడ్ లో ఉండే ఒత్తిళ్ళ మధ్య మనసుని జాగ్రత్తగా చూసుకోవడం,శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం అని నేను గ్రహించారు.. ఇప్పటి జనరేషన్ వారి మానసిక శ్రేయస్సు గురించి మాట్లాడడం చాలా సంతోషకరం. కానీ వాళ్లు ట్రీట్మెంట్ తీసుకోవడానికి మాత్రం సంకోచిస్తున్నారు.. ఈ అంతరాన్ని తగ్గించడం కోసం మనం శారీరక ఆరోగ్యం గురించి మాట్లాడినట్లుగానే మానసిక శ్రేయస్సు గురించి కూడా మాట్లాడుకోవాలి. మానసిక శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఉదాహరణకు విద్య ద్వారా అవగాహన కలిగించే నాయకత్వాన్ని వహించడం చాలా ముఖ్యం. ప్రజా ప్రతినిధులు,కార్యాలయాలు, కుటుంబాలు ఇలాంటి మానసిక చికిత్స గురించి బహిరంగంగా మాట్లాడినప్పుడు వారిలో ఉన్న భయం తొలగించడానికి సహాయపడుతుంది. అయితే సహాయం కోరడం అనేది బలానికి సంకేతమే కానీ బలహీనత కాదు అని తెలుసుకోవాలి. మనం దానిని ఎంతగా బలపరుస్తామో మానసిక ఆరోగ్యానికి అంత దగ్గర అవుతాం.. ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్ బీయింగ్ సర్వే ప్రకారం..55 శాతం మంది ఇండియన్స్ ఇప్పటికీ ట్రీట్మెంట్ అనేది కేవలం బలహీనుల కోసమే అని అనుకుంటున్నారు. ఇక నేను నా వేగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాను.



# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక




చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది ’కొత్తలోక: చాప్టర్ 1’ కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.